(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 222 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 22-05 - 2026 పేజీలు : 6 Digital Edition



## రైతులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తోంది: మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం, మే 14 :

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేంద్రప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ రోజు (గురువారం) మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. 2లో



## 30 రోజులు జైలులో ఉంటే పదవి ఊడినట్లేనా?..

### ప్రజాప్రతినిధుల అనర్హత బిల్లుపై కీలక భేటీ

తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో ప్రజాప్రతినిధుల అనర్హతపై కీలక బిల్లు
30 రోజులకు పైగా జైల్లో ఉంటే పదవిని కోల్పోయేలా నిబంధన
రాజ్యాంగ సవరణ బిల్లుపై సమావేశమైన పార్లమెంటరీ కమిటీ
తెలంగాణ సహా పలు రాష్ట్రాలు, సంస్థల నుంచి అభిప్రాయాల సేకరణ



# అసలు మనిషేనా!?

## కేటీఆర్‌ది ముమ్మాటికీ శాడిజమే

బాలికను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తారా!?
బండి సంజయ్‌కు, కేటీఆర్‌కు మధ్యన ఏదో పంచాయితీ ఉన్నట్లుంది
కేటీఆర్ జడ్జిగా.. ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు అధికారిగా శిక్షలు కూడా వేసేశారు
డ్రగ్స్‌తో దొరికిన బావమరిది, పార్టీ మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడలేదేం!?
బీఆర్ఎస్ వాళ్లు మనుషులేనా? రైతు మృతదేహం దగ్గర నవ్వుతూ సెల్ఫీలా!?
బీఆర్ఎస్ అనుకూల మిల్లర్లు, నేతలు ధాన్యం లారీ లోడ్ దించనీయడం లేదు
బీఆర్ఎస్‌ది ఆర్గనైజ్డ్ క్రైం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపాటు
అమ్మాయి దుస్తుల గురించేనా. . అబ్బాయిల పెంపకాన్ని ప్రశ్నించరా?: మీనాక్షి

హైదరాబాద్, మే 21:
"కేటీఆర్ అసలు మనిషేనా!? రాజకీయాన్ని, సమస్యను వేరుగా చూడాలి. రాజకీయంగా నాతో కొట్లాడాలి. కానీ, మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడమేంటి!? బాలికను అడ్డం పెట్టుకుని ఏదో చేయాలనే శాడిజం ఏంటి!? ఇది ముమ్మాటికీ శాడిజమే" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. -మిగతా2లో




## సీజేపీ వినూత్న డిజిటల్ విప్లవం

–న్యూఢిల్లీ బ్యూరో/ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశ సోషల్ మీడియా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక వినూత్న డిజిటల్ విప్లవం నడుస్తోంది. కేవలం ఒక కామెంట్ తో ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అనే రాజకీయ ఉద్యమం, కేవలం ఐదు రోజుల్లోనే బీజేపీ, కాంగ్రెస్ వంటి దేశంలోని అతిపెద్ద

అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. -మిగతా2లో



## పోక్సో కేసు: బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు హైకోర్టు అనుమతి అరెస్ట్ కావడంతో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్న న్యాయవాది ప్రస్తుతం చెర్లపల్లి జైల్లో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న భగీరథ్ మే 16న పోలీసులు అరెస్ట్ చేయగా, లొంగిపోయాడని బండి సంజయ్ వాదన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. -మిగతా2లో




## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ.. ఎన్నాళ్లీ మొద్దు నిద్ర అని ప్రశ్న!

పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ
కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్
10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన
గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు

రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య

తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. -మిగతా2లో

## రైతులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తోంది: మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం, మే 14 :

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేంద్రప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ రోజు (గురువారం) మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు.

పెరిగిన సాగు వ్యయాలకు మీరాలు సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి మీరా కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న మీరాపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మీరాలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. మీరా ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ్రూలాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. పత్తి, వేరుశనగ, సోయాబీన్ మీరాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం..

పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలబై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలబై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు.

హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట..

మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్య పోయారని తెలిపారు. యుద్ధాలు జియో పాలిటిక్స్ వల్ల యూరియా సరఫరాలో కేంద్రం అనుకున్న స్థాయిలో సరఫరా చేయలేదని అన్నారు. ప్రతి ఏటా మన దేశంలో లక్ష కోట్ల రూపాయలు పామాయిల్ దిగుమతి అవుతోందని వివరించారు.

ఇంపోర్ట్ ట్యాక్స్ పెంచాలి..

పామాయిల్ ఇంపోర్ట్ ట్యాక్స్ పెంచితే మన రైతాంగానికి మద్దతు ధర పెరుగుతుందని మంత్రి తుమ్మల అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణకు పామాయిల్ సాగు వరంగా మారుతుందని చెప్పుకొచ్చారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు. తన చివరి శ్వాస వరకు ప్రజాసేవలో ఉంటానని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన ముఖ్యమంత్రులు, అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## 30 రోజులు జైలులో ఉంటే పదవి ఊడినట్లేనా?.. ప్రజాప్రతినిధుల అనర్హత బిల్లుపై కీలక భేటీ

తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో ప్రజాప్రతినిధుల అనర్హతపై కీలక బిల్లు

30 రోజులకు పైగా జైల్లో ఉంటే పదవిని కోల్పోయేలా నిబంధన

రాజ్యాంగ సవరణ బిల్లుపై సమావేశమైన పార్లమెంటరీ కమిటీ

తెలంగాణ సహా పలు రాష్ట్రాలు, సంస్థల నుంచి అభిప్రాయాల సేకరణ

తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయిన ప్రజాప్రతినిధుల పదవిని రద్దు చేసే కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లుపై కేంద్రం కసరత్తు ముమ్మరం చేసింది. '130వ రాజ్యాంగ సవరణ బిల్లు-2025'పై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) గురువారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ భేటీలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వ ప్రతినిధులతో పాటు పలు విశ్వవిద్యాలయాల నిపుణులు పాల్గొన్నారు.

ఈ బిల్లు ప్రకారం.. ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం ఉన్న క్రిమినల్ కేసులో అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధి 30 రోజుల పాటు జైలులోనే ఉంటే.. 31వ రోజున తన పదవిని కోల్పోతారు. ఈ నిబంధన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులతో సహా అందరికీ వర్తిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హాజరై బిల్లులోని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలు సూచనలు చేశారు.గతేడాది ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టగా, ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజకీయ కక్ష సాధింపులకు ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని విమర్శలు రావడంతో దీనిని జేపీసీ పరిశీలనకు పంపారు. ప్రస్తుతం కమిటీ వివిధ రాష్ట్రాలు, నిపుణుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తోంది. ఏయే సెక్షన్ల కింద నమోదైన కేసులకు ఈ నిబంధన వర్తింపజేయాలి, 30 రోజుల గడువులో ఎలాంటి మినహాయింపులు ఇవ్వాలనే అంశాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తోంది.

## కేటీఆర్ అసలు మనిషేనా!?

హైదరాబాద్, మే 21:

"కేటీఆర్ అసలు మనిషేనా!? రాజకీయాన్ని, సమస్యను వేరుగా చూడాలి. రాజకీయంగా నాతో కొట్లాడాలి. కానీ, మైనర్ బాలికను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడమేంటి!? బాలికను అడ్డం పెట్టుకుని ఏదో చేయాలనే శాడిజం ఏంటి!? ఇది ముమ్మాటికీ శాడిజమే" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మనిషికి ఉండాల్సిన కనీస విలువలు గానీ, మానవత్వం గానీ బీఆర్ఎస్‌కు, ఆ పార్టీ నాయకులకు లేవని, వాళ్లు అసలు మనుషులుగా కూడా వ్యవహరించడం లేదని మండిపడ్డారు. వరి వేస్తే ఉరి అని చెప్పినవాళ్లు ఇప్పుడు సిగ్గు లేకుండా రైతుల కల్లాల దగ్గరకు వెళు న్నారని, పైగా మరణించిన రైతు దగ్గర నవ్వుకుంటూ సెల్ఫీలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. వాళ్ల దగ్గర దొంగ సొమ్ము చాలా ఉందని, రైతు కుటుంబానికి ఎంతో కొంత సాయం చేయవచ్చని, అయినా చేయడం లేదని తప్పుబట్టారు. సాయం చేయకపోగా ఈ శవ రాజకీయాలు ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్‌తో కలిసి గురువారం సచివాలయంలో ఆయన విలే కరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇటీవల రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన మైనర్ బాలిక పోక్సో కేసు విషయం గురించి సీఎం రేవంత్‌ను విలేకరులు అడగ్గా.. దానిపై ఆయన స్పందించారు. "మైనర్ బాలిక వ్యవహారంలో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇది చాలా సున్నితమైన అంశం. దానిని కూడా రాజకీయం చేస్తున్నారు. బండి సంజయ్‌కు, కేటీఆర్‌కు మధ్యన ఏదో పంచాయితీ ఉన్నట్టుంది. దానిని పిల్లల మీద పెట్టి కేటీఆర్ రాజకీయం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమో వారే ఆలోచించుకోవాలి" అని వ్యాఖ్యానించారు. బండి భగీరథ్‌ను అరెస్టు చేశామని పోలీసులు చెప్పారని, తాను దానినే నమ్ముతున్నానని తెలిపారు. పోలీసులను ఇంటికి పిలిచి అప్పగిస్తే దాన్ని సరెండర్ అంటారని, అప్పా జంక్షన్ దగ్గర నాకాబందీ నిర్వహి స్తున్న సమయంలో భగీరథ్‌ను అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తనకు చెప్పారని తెలిపారు. అరెస్టు చేశామని పోలీసులు చెబుతుంటే, సరెండర్ చేశామని సంజయ్ అంటున్నారని, అప్పా జంక్షన్ ఎవరి ఇల్లు అని ప్రశ్నించారు. భగీరథ్‌పై పోక్సో కేసు విషయంలో ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుందని, కానీ, కేటీఆర్ జడ్జిగా, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు అధికారిగా (ఐ.వో)గా వ్యవహరించి వాళ్లే శిక్షలు కూడా వేశారని తప్పుబట్టారు. "ఈ కేసు చాలా సున్నితమైనది.ఆర్థిక లావాదేవీలతో దుబాయ్‌లో చనిపోయిన తన మిత్రుడి గురించి కానీ, ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికి పోలీసులపై కాల్పులు జరిపిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గురించి కానీ ఎందుకు మాట్లాడడం లేదు!? పార్టీ మాజీ ఎమ్మెల్యేకి కనీసం నోటీసు కూడా ఇవ్వలేదు. పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. ఇంతకంటే సిగ్గు తప్పిన వ్యక్తులు ఉంటారా!? డ్రగ్స్‌తో దొరికి, పోలీసులపై కాల్పులు జరిపిన వ్యక్తి జాతిరత్నంలాగా కనిపిస్తున్నారని, ఇతరుల పిల్లలపై చట్టపరంగా చర్యలు తీసుకున్నా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫామ్ హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికిన కేటీఆర్ బావమరిదికి ఎలా అయితే నోటీసు ఇచ్చామో, బండి భగీరథ్‌కు కూడా అదేవిధంగా నోటీసు ఇచ్చామని తెలిపారు. "అమ్మాయి మేజర్ అని భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో, అమ్మాయి వయసు ఎంత, మేజరా, మైనరా అని నిర్ధారించాల్సి వచ్చింది. అందుకోసం ఆస్పత్రికి, పాఠశాలకు వెళ్లడంతోపాటు ఆధార్ కార్డు పరిశీలించి, పదో తరగతి పత్రాలు చూసి.. అమ్మాయి మైనర్ అని నిర్ధారించాం. దాని ప్రకారమే చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. కేటీఆర్ కోర్టులో ఆయన జడ్జిగా, ప్రవీణ్‌కుమార్ ఐవోగా చెబితే సరిపోతుందా!?" అని మండిపడ్డారు. ప్రవీణ్‌కుమార్ ఇప్పుడు తీసేసిన తహశీల్దార్ అని, ఆయన ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎద్దేవా చేశారు. "మైనర్ బాలిక విషయంలో రాష్ట్రంలో ఇంత చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ఎందుకు బయటకు రాలేదు!? ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగిత్యాల వరకు వెళ్లిన వ్యక్తి.. కేటీఆర్ చెబుతున్నదే నిజమైతే బాలిక విషయంలో ఎందుకు మాట్లాడడం లేదు!?" అని ప్రశ్నించారు. ఇంకా కల్వకుంట్ల రాజ్యాంగంలోనే ఉన్నానని కేటీఆర్ అనుకుంటున్నారని, వాళ్ల నాన్న దిగిపోయి చాలాకాలం అయిందంటూ కేటీఆర్‌కు చురకలు అంటించారు.

మళ్లీ ఇదో కొత్త దరిద్రం..!

విలేకరులతో మాట్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎ?సను ఉద్దేశించి కొన్నిసార్లు టీఆర్ఎస్ అని, మరికొన్నిసార్లు బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. ఆ సందర్భంగానే.. "టీఆర్ఎస్ అంటే ఇప్పుడు మళ్లీ కొత్త వాళ్లు వస్తారేమో. కొత్త సమస్య వచ్చిపడింది. ఇదొక కొత్త దరిద్రం మళ్లీ" అని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్‌ది ఆర్గనైజ్డ్ క్రైమ్

రాష్ట్రంలో వరి కొనుగోలు ఇంకో 20 శాతమే ఉందని, దానిని కూడా సేకరిస్తామని సీఎం రేవంత్ చెప్పారు. తమ ప్రభుత్వం ఇప్పుడు కొనుగోలు చేసిన స్థాయిలో గడిచిన పదే ళ్లలో ఎప్పుడూ బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలు చేయలేదని తప్పుబట్టారు. "ధాన్యం కొనుగోలు పూర్తయ్యాక 72 గంటల్లోనే నిధులు రైతులకు అందిస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో 6-7 నెలలు పట్టేది. ధాన్యం లోడ్‌తో వెళ్లిన లారీల నుంచి దిగుమతి కాకుండా బీఆర్ఎస్ అనుకూల మిల్లర్లు వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు వెళ్లి ధాన్యాన్ని దించనీయడం లేదు. బీఆర్ఎస్ ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తోంది" అని మండిపడ్డారు. జనగణనలో కులగణన చేసిన రాష్ట్రంగా.. దేశానికి దిక్సూచిగా తెలంగాణ నిలబడిందని, ఇది రాష్ట్రానికి దక్కిన గౌరవమని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు సుప్రీం కోర్టు కూడా జనగణనలో కులగణన చేయాల్సిందేనని చెప్పిందని, జనగణనలో కులగణనను చేర్చి దేశంలో ఏ జనాభా ఎంత ఉన్నారనే లెక్కలు తేల్చి వారి సంక్షేమం, ఉద్యోగ, ఉపాధి, అభివృద్ధిలో వారికి సముచిత స్థానాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నా మని డిమాండ్ చేశారు.

## సీజేపీ వినూత్న డిజిటల్ విప్లవం

-న్యూఢిల్లీ బ్యూరో/ఖమ్మం ?ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశ సోషల్ మీడియా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక వినూత్న డిజిటల్ విప్లవం నడుస్తోంది. కేవలం ఒక కామెంట్ తో ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అనే రాజకీయ ఉద్యమం, కేవలం ఐదు రోజుల్లోనే బీజేపీ, కాంగ్రెస్ వంటి దేశంలోని అతిపెద్ద అధికారిక రాజకీయ పార్టీల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యను దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో బీజేపీకి సుమారు 8.7 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, కాంగ్రెస్‌కి 13.2 మిలియన్ ఫాలోవర్లు ఉన్నారు. అయితే ఈ రెండింటిని దాటేసి కాక్రోచ్ జనతా పార్టీ, 15.6 మిలియన్ ఫాలోవర్లతో దూసుకుపోతోంది. ఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగాలు లేక సమాజంలో సరైన స్థానం దొరకని కొందరు యువకులు సోమరిపోతులు, బొద్దింకలు, సమాజ పరాన్నజీవులుగా మారిపోతున్నారని, వారంతా జర్నలిస్టులు, ఆర్టీఐ

కార్యకర్తలు, సోషల్ మీడియా ముసుగులో వ్యవస్థలపై దాడులు చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

## పోక్సో కేసు: బండి భగీరథ్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌కు హైకోర్టు అనుమతి

పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్

రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు హైకోర్టు అనుమతి

అరెస్ట్ కావడంతో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్న న్యాయవాది

ప్రస్తుతం చెర్లపల్లి జైల్లో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న భగీరథ్

మే 16న పోలీసులు అరెస్ట్ చేయగా, లొంగిపోయాడని బండి సంజయ్ వాదన

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయి ప్రస్తుతం జైల్లో ఉన్న భగీరథ్, రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు గురువారం అనుమతి ఇచ్చింది.

భగీరథ్ తరఫు న్యాయవాది కరుణా సాగర్, తమ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరారు. మే 16న భగీరథ్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై విచారణ అవసరం లేదని పేర్కొన్నారు. ఆయన విజ్ఞప్తిని అంగీకరించిన న్యాయస్థానం, పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతించింది. అదే సమయంలో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకునేందుకు కూడా వెసులుబాటు కల్పించింది.

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడనే ఆరోపణలతో మే 8న పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోలీసులు పోక్సో చట్టంలోని కఠినమైన సెక్షన్లను కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

ఈ కేసులో అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించడానికి మే 15న హైకోర్టు నిరాకరించడంతో, మే 16న రాత్రి పోలీసులు భగీరథ్‌ను అరెస్ట్ చేశారు. అయితే, తన కుమారుడు స్వయంగా లొంగిపోయాడని బండి సంజయ్ తెలిపారు.

భగీరథ్‌ను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ప్రస్తుతం భగీరథ్ చెర్లపల్లి జైల్లో ఉన్నాడు.

## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ.. ఎన్నాళ్లీ మొద్దు నిద్ర అని ప్రశ్న!

పంట కొనుగోళ్ల సంక్షోభం

నెలకొందంటూ రేవంత్ కు కేటీఆర్ లేఖ

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు

పడిగాపులు కాస్తున్నారన్న కేటీఆర్

10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన

గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచి డిపాజిట్ వసూలు చేస్తున్నారని మండిపాటు

రైతు ద్రోహిగా రేవంత్ మిగిలిపోతారని వ్యాఖ్య

తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 23న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలోనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, అన్నదాతల సమస్యలపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో కొండంత ధైర్యంతో బతికిన సాగు రంగాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది నెలల్లోనే కన్నీటి సేద్యంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు.

రాష్ట్రవ్యాప్తంగా పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వారాల తరబడి పడిగాపులు కాస్తూ, గుండెపగిలి కుప్పకూలుతున్నా ప్రభుత్వానికి కనీస సోయి లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి 70 సార్లు ఢిల్లీ చుట్టూ తిరగడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా రైతులపై పెట్టడం లేదని ఎద్దేవా చేశారు.

ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు, వడదెబ్బకు తోడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం వల్ల దాదాపు 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడ చూసినా రోజుకు కనీసం ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని, అడపాదడపా కొనే చోట కూడా క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే రూ. 50 డిపాజిట్ వసూలు చేసే దుస్థితి తేవడం సిగ్గుచేటన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మూడు నెలల ముందే ప్రణాళికలు వేసి, కరోనా కష్టకాలంలోనూ రైతుల కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా భరోసా ఇచ్చారని కేటీఆర్ నీపేర్కొన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోతోందని, దీనివల్ల రైతులు కళ్లముందే ధాన్యం కొట్టుకుపోతుంటే నిస్సహాయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పంటలకు బోనస్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదని, కనీసం మద్దతు ధరకు కొనుగోళ్లు కూడా చేయలేకపోతే 60 లక్షల మంది రైతులకు ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు, రాస్తారోకో జరగని రహదారి లేదన్న కేటీఆర్... ఇవాళ బూతులు తిడుతున్న రైతులే రేపు కాంగ్రెస్ సర్కారుకు వాతలు పెడతారని అన్నారు. అన్నదాతల చేతిలోనే ఈ ప్రభుత్వ కౌంట్‌డౌన్ మొదలైందని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని, లేనిపక్షంలో చరిత్రలో రేవంత్ రెడ్డి ఎప్పటికీ ఒక 'రైతు ద్రోహి'గానే మిగిలిపోతారని హెచ్చరికలు చేశారు.

## చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల సుడిగాలి పర్యటన.





చింతకాని మే 21 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలోమొదటగా ఇటీవల కాలంలో వివాహం అయినా జడ రమేష్ దివ్య దంపతులను ఆశీర్వదించారు. తదనంతరం మాజీ ఎంపీటీసీ దారేల్లి ప్రభుదానం దశదిన కార్యక్రమం కు హాజరై నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మంకెన రమేష్ బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతురావు,మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాల పాటి లచ్చయ్య, బండి రామారావు, షేక్ మీరాసాహెబ్, జయరాజు,దారెల్లి రాజరత్నం, కొమ్ము నరేష్, బెల్లంకొండ పృథ్వి,నాదెండ్ల వెంకటేష్,గుగ్గిళ్ళ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ బర్త్డే సెలబ్రేషన్ వేడుకలు.



**తిర్లాపురం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.**
చింతకాని మే 21 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

మధిర నియోజకవర్గం చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలోని బుధవారం నాడు గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ సేవా సమితి ప్రెసిడెంట్ నున్నా నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు రామకృష్ణ, జె. ప్రేమ్ కుమార్ ఎన్.విజయ్, రావూరి జానుబాబు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, గోగుల నరసింహారావు,తిర్లాపురం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావుట్ల ఉపేందర్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్, సభ్యులు,అభిమానుల రాకతో జనసంద్రంగా మారింది. నలుమూలల నుండి వచ్చిన వేలాది మంది ఫ్యాన్స్ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చారు. తమ ప్రియతమ నటుడికి శుభాకాంక్షలు చెప్పేందుకుజన్మదిన వేడుకలు భారీ కేక్ తెచ్చి కట్ చేసి అభిమాన సమక్షంలో ఈ వేడుక ఘనంగా నిర్వహించారు. జూనియర్ ఎన్టీఆర్ పాటలతో నృత్యాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు భాగంగా ఖమ్మంలోని ఎన్టీఆర్ సేవాసమితి నిర్వహించిన రక్తదానం శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. తదనంతరం 300 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయితం జోసెఫ్, ఐతం కిషోర్,ఐతం రమేష్, దారిల్లి గోపాలరావు, గోగుల బ్రహ్మశ్రీ, గోగుల గోపి,గోగుల ఆనందరావు, గోగుల ప్రభాకర్, గోగుల భార్గవ్, బెల్లంకొండ కళ్యాణ్, బెల్లంకొండ మహేష్, వేముల కోటేశ్వరరావు,గోదా ప్రసాదరావు, మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి సైదులు, బండి సైదులు, ఏస్.నాగేశ్వరావు,మడిపల్లి పెంటయ్య, గోగుల నవీన్, చాపలమడుగు నరేష్, చాట్ల అరవింద్, అశోక్, మంగరావు, బండి యాకోబ్, బండి గోపీనాథ్,మడిపల్లిశ్రీను, గోగుల సతీష్, పుట్ట సురేష్,రావుట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 21



బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతిలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి సర్పంచ్ ప్రవీణ్ నాయక్,ఇతర కాంగ్రెస్ నాయకులు పులమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీని పరిచయం చేసి సమాచార సాంకేతిక పితామహుడిగా రాజీవ్ గాంధీ పేరు పొందారు అన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలి అని, ఆయన ఆకాంక్షించారని,దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కర్,కారుపోతుల రామ్మూర్తి,గ్రామ పెద్దలు,యువకులు,పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కోసం డ్వాక్రా వివోఏ ల సమ్మె

### కల్లూరు లో గ్రామ, మండల స్థాయి కార్యకలా పాలు పూర్తి స్తంభన

కల్లూరు మే 21 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి



కల్లూరు మండల ఐకెపి వివోఏలు నిరవధిక సమ్మెతో మండలంలో కార్యకలాపాలు నిలిచిపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. స్వయం సహాయక సంఘాల వారికి బ్యాంకు రుణాలు, గ్రామ సమాఖ్య, చిన్న సంఘాల సమావేశాలు, రుణాలు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ ఆర్ ఎల్ ఎం రుణాలు, పాఠశాలలకు ఏకరూపు దుస్తులు, అంగన్వా డియూనిఫామ్ , గ్రామ సమైక్య రుణాలు, మండల సమైక్య నుంచి గ్రామ సమైక్యలకు రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేవలు, గ్రామపంచా యతీ స్థాయి సేవలు, స్త్రీ నిధి రుణాలు, స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ 15 రకాల అంతర్జాల యాప్ లు కార్యకలాపాలు రుణ సేవలు జీవనోపాదులు మహిళకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సుమారుగా 100 కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వివో ఎలనిరవధిక సమ్మెతో పూర్తి స్థాయిలో నిలిచిపోవడంతో మహిళా సంఘాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వివోఏలకు ఉద్యోగ భద్రత, వేతనం 20000 ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు పరచాలని, అర్హులైన వారికి సీసీ పదోన్నతి కల్పించాలని, కోరుతూ ఈనెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నందున పూర్తిస్థాయిలో గ్రామ, మండల స్థాయిలో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని పనులు నిలిచిపోవడంతో ఇబ్బందు లు పడుతున్నారు. గత 20 సంవత్సరాలుగా అతితక్కువ వేతనంతో వెట్టిచా కిరికి గురవుతూ ఉన్నామని అధికారులు ప్రభుత్వం ఆలోచించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు న్నారు. లేనిచో దశల వారి ఆందోళనలు తో ఇంకా ఉధృతం చేస్తామని వివోఏలు హెచ్చరికలు చేస్తున్నారు.

## చిన్నమండవ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన పలువురు కాంగ్రెస్ నాయకుడు.

చింతకాని మే 21 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.



చింతకాని మండల పరిధిలోని చిన్నమండవ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మరీదు నరేష్ తన అనుచరులతో కలిసి గురువారం గులాబీ గూటికి చేరారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు చిన్నమండవలోని ఆయన స్వగృహంలో కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..యువ నాయకుడు మరీదు నరేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీకి మరింత బలమైన సపోర్ట్ ఏర్పడుతుందని పార్టీ ముఖ్య నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల్లో మంచి గుర్తింపు, యువతలో ఆదరణ కలిగిన నరేష్ చేరికతో బీఆర్ఎస్ పార్టీ గ్రామంలో మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న గ్రూపు రాజకీయాలు, అంతర్గత విభేదాలు ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయని, అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతుండటంతో ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. మరీదు నరేష్ చేరిక గ్రామ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుండగా... కాంగ్రెస్ పార్టీకి ఇది ఓటమి సంకేతంగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంకెన రమేష్ గారు, బీఆర్ఎస్ పార్టీ చింతకాని కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు గారు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు గారు, మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య గారు, మరీదు లక్ష్మీనారాయణ గారు, పర్చగాని వీరబాబు గారు, పర్చగాని లక్షణ్ గారు, పర్చగాని వెంకటరాములు గారు, పర్చగాని ఎల్లయ్యగారు,కొండపు రెడ్డి వెంకట రెడ్డి గారు, దారెల్లి నాగరాజు గారు, కాశీమాల ఫ్రాంసిస్ గారు, అద్దెయ్య గారు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన కుటుంబాలకు పార్టీ కండువాలుకప్పిఆహ్వానించారు. ప్రజల ఆశయాల కోసం గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీతో కలిసి ముందుకు సాగుదాం తెలియపరిచారు.

## ఈనెల 25న హాస్పిటల్ కార్మికుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి.

### -ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు.

తిరుమలాయపాలెం మే 21 ( ప్రజా వేదిక ) లన్యూస్ ప్రతినిధి కూరపాటి ఉపేందర్




ఈనెల 25న కల్లూరులో జరగనున్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, స్వీపర్ల తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఒ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు కార్మికులకు పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఈ రోజు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్న పేషంట్ కేర్, సానిటేషన్, స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్ , సూపర్వైజర్స్ ల జీవన విధాన పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు సహా మీడియాలో సోషల్ మీడియాలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని కొన్ని లక్షల మంది పనిచేసే కాంట్రాక్ట్ ఒ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం నెలలు నెలలు పెండింగ్లో ఉంచుతున్నారన్నారు. వాస్తవానికి తక్కువ శాలరీ ఉన్న వీరికి ప్రతినెలా శాలరీ వచ్చే విధంగా పాలసీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి, మున్సిపాలిటీలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి, హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి వేరువేరు రకాల జీతాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. కనీస వేతనం 26000 ఇస్తామని ప్రభుత్వమే జీవోలు విడుదల చేసిందని. ఖమ్మం జిల్లాలో 2025 ఏప్రిల్ 16 న కనీస వేతన జీవోను జిల్లా కలెక్టర్ విడుదల చేశారని ఆ కనీస వేతనం ప్రకారమైన హాస్పటల్ సిబ్బందికి జీతాలు చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కల్లూరు లో జరగబోయే జిల్లా మహాసభలలో భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చిస్తామన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహ ప్రధాన హాజరుకానున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కార్మికులందరూ విధిగా పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు మేళచెరువు గురవయ్య ,తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వేల్పుల కుమారి , ఆనందరావు, కవిత, ఉమా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణి.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 21.






మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, జగ్గుతండా సర్పంచ్ జయంతి, వెంకటకృష్ణ లు ఆసుపత్రిలోని రోగులకు డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ ప్యాకిట్స్ పంపిణి చేసి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవాలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు సరీత,జగ్గుతండ వార్డుసభ్యులు,యాకేష్,పావని,దుర్గరావు,కొండపల్లి లక్ష్మి,సత్తిరెడ్డి,భద్రయ్య,జనార్ధన్,వెంకటేశ్వర్లు,క్రాంతి, భావాణి,సూర్యానారాయణ,మల్లయ్య, సైదులు,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండలం లో ఇటీవల మరణించిన 31 కుటుంబాల వారికి పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం.





-మృతుల కుటుంబాలకు సాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు.

**నేలకొండపల్లి మే 21 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి మండలంలోని గువ్వల గూడెం,కొత్త కొత్తూరు,అప్పుల నర్సింహ పురం,బుద్దారంనేలకొండపల్లి,బుద్దారం,గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు ్రూా= ట్రస్ట్ ద్వారా పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు పది వేల రూపాయల సహాయాన్ని మృతుల కుటుంబాలకు అందజేశారు.మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు.ఈసందర్భంగా నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవింద రావు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ గృహ, నిర్మాణం, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఒక వైపు ప్రభుత్వ నిధులతో పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం తో పాటు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య,తో ఆయా గ్రామాల సర్పంచ్ లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**నేలకొండపల్లి మే 21 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి రాజీవ్ గాంధీ వర్ధంతి పొట్టి శ్రీరాములు సెంటర్లో ఘనంగా నిర్వహించారు అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మాట్లాడుతూ. భారతదేశంలో అనేక ఐటీ రంగాలకు పునాదిరాయి వేసిన రాజీవ్ గాంధీ మహా గొప్ప నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూడి రమేష్, ఏగినాటి లక్ష నరసయ్య, ఆరేకట్ల గురవయ్య, బొడ్డు బొందయ్య, దండ పుల్లయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అజనీ, కూరాకుల నాగేశ్వరావు గోపి ఉపేందర్ మోర మల్లయ్య కైలాసం వెంకటేశ్వర్లు ఎస్కే కాజా మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేపట్టాలి..



**నేలకొండపల్లి మే 21 ప్రజా వేదిక న్యూస్**

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి తహసీల్దార్,కి రాష్ట్రంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టి,యుద్ధప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టాలని , వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లే బోయిన గోవిందరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ , కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# తండాల కష్టాలు శాశ్వతంగా తీరుస్తా : మంత్రి పొంగులేటి హామీ.

-గోప తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన.

**కూసుమంచి మే 21 ప్రజా వేదిక న్యూస్**

కూసుమంచి నేను ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించిన అనేక సందర్భాల్లో రహదారి అధ్వాన్నంగా మారి గిరిజన బిడ్డలు పడిన రవాణా కష్టాలను కళ్లారా చూశాను. ఇక్కడి ప్రజల ఆశీర్వాదమే నేడు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది. మంత్రి హోదాలో ఈ గడ్డ రుణం తీర్చుకుంటా.. తండాల కష్టాలు శాశ్వతంగా తీరుస్తా" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు రూ.7.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే 3 నెలల్లోగా ఈ రోడ్డును పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు. నర్సింహులగూడెం సమగ్ర అభివృద్ధికి ఇప్పటివరకు రూ.17 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక



పరిస్థితి క్లిష్టంగా ఉన్నా.. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, రూ.2 లక్షల రుణమాఫీ, సన్నబియ్యం బోనస్ వంటి సంక్షేమ పథకాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి,



**తల్లాడ మే 21 ప్రజావేదిక న్యూస్**

తల్లాడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశాల మేరకు పట్టణం లో సిద్దారం రోడ్డు నందు ఉన్నటువంటి ఎమ్మార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండల ప్రజలకు సంబంధించిన సమస్యలపై ఈ రోజు ఉదయం తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టి జీ ఐ డి సి చైర్మన్ మువ్వా విజయబాబు, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, ఆధ్వర్యంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సంబంధించిన సమస్యలను గురించి ఆయా శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నేరుగా ప్రజలు వారి యొక్క సమస్యల గురించి తెలంగాణరాష్ట్ర రెవెన్యూ, గృహబ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండల ప్రజలు, పట్టణ వార్డు కౌన్సిలర్లు, గ్రామ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొని ప్రజా దర్బార్ సభను విజయవంతం చేయడం జరిగినది.

# బయ్యారంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,మే 21.**

మాజీ ప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బయ్యారం,జగ్గుతండా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు గుగులోత్ శాంతి కిషన్ నాయక్,బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన దార్శనిక నాయకుడిగా రాజీవ్ గాంధీ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.విద్య,సాంకేతికత, గ్రామీణాభివృద్ధి,ఆర్థిక



రంగాల్లో ఆయన తీసుకొచ్చిన మార్పులు దేశ ప్రగతికి మూలస్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు.ఐటీ రంగానికి పునాది వేసి, టెలికమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికిన నాయకుడిగా రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వామ్యాన్ని పెంచారని గుర్తుచేశారు.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమని,ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కిషన్ నాయక్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బయ్యారం ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి,వార్డు సభ్యులు ఎట్టి సరీత,మాజీ జిల్లా కార్యాదర్శి ములుకురి వీరారెడ్డి,కిసాన్ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి, పెద్దినేని వెంకటేశ్వరరావు,జగ్గుతండా వార్డుసభ్యులు గంద్రాతి యాకేష్,బానోత్ స్వాతి,ఈసం పావని,మక్కల దుర్గరావు,కొండపల్లి లక్ష్మి,తగిర సత్తిరెడ్డి,నందగిరి భద్రయ్య,తునికిపాటి క్రాంతి,ఆకునూరి సూర్యనారాయణ,సునీల్, నాగబాబు,పులి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన

**తల్లాడ మే 21 ప్రజా వేదిక న్యూస్**

తల్లాడ: విద్యుత్ షాక్‌తో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మంపాటి కార్తీక (8) అనే చిన్నారి నారాయణపురం గ్రామంలోని యాదవుల బజారులో కుటుంబంతో కలిసి నివాసం ఉంటోంది. ఇంటి పక్కనే నిర్మాణంలో ఉన్న ఓ భవనం వద్ద ఆటలు ఆడుకుంటూ వెళ్లిన చిన్నారి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లను తాకడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా వైరాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే



చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కార్తీక కుటుంబం స్వస్థలం వైరా మండలం పుణ్యపురం గ్రామం. కొంతకాలం క్రితం చిన్నారి తండ్రి మృతి చెందడంతో, కుటుంబ పోషణ కోసం తల్లి తల్లాడ మండలం నారాయణపురంలో అద్దె ఇంట్లో ఉంటూ ఓ హోటల్‌లో పనిచేస్తోంది. కుమారుడు, కుమార్తె ఇద్దరినీ చదివిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న సమయంలో ఈ విషాదం చోటుచేసుకోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.